ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు

భోలక్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

- బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- నియోజకవర్గంలో కనిపించని బీజేపీ నాయకులు
- కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారానికి స్పందన కరువు

బేగంపేట్/ బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 27: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. సనత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్. ఇప్పటి వరకు చేపట్టిన ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెలుతూ సనత్‌నగర్ నియోజకవర్గం లో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు స్థానిక ప్రజలు అడుగడుగున సాదరంగా ఆహ్వానిస్తూ శ్రీనన్న మీకు మేము అండగా ఉన్నాం మంటూ అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. ఈ నెల 19న తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఇంటింటా ప్రచారం ప్రారంభించి ఒక్కో రోజు ఒక్కో డివిజన్‌లో పర్యటిస్తున్నారు. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

భోలక్‌పూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి తలసాని

ప్రచారంలో భాగంగా బస్తీకి వచ్చిన మంత్రికి హారతి ఇస్తున్న మహిళలు

జాడలేని బీజేపీ నాయకులు..

సనత్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైప్పటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ నాయకులు జాడే కనిపించడం లేదు. ఆపార్టీకి సంబంధించిన నాయకులు ఎక్కడ కూడా ప్రజలతో మమేకమైనటువంటి దాఖలాలు లేకపోవడంతో కార్యకర్తలు ఆయోమయంలో పడ్డారు. పార్టీ అధిష్టానం సనత్‌నగర్ నియోజకరవ్గం నుంచి మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డికి అసెంబ్లీ టిక్కెట్ కేటాయిస్తారనే ఊహాగానాలే తప్పా ఇప్పటి వరకు ఏవరనేది స్పష్టత లేకపోవడంతో నియోజకవర్గంలో నడిపించే నాయకులే కరువయ్యారు. ఎన్నికల షెడ్యూల్డ్‌కు ముందు అప్పుడప్పుడు డివిజన్‌లో అక్కడక్కడ జరిగిన చిన్న చిన్న సమావేశాల్లో పాల్గొన్న మర్రి శశిధర్‌రెడ్డి షెడ్యూల్డ్ వెలుబడిన అనంతరం నియోజకవర్గంలో కనిపించిన దాఖలాలు లేవు. దీంతో కార్యకర్తల్లో ఆందోళన మెదలైనట్టు తెలిసింది.

కాంగ్రెస్ అభ్యర్థికి స్పందన కరువు..

సనత్‌నగర్ నియోజవకర్గంలో స్థానిక అభ్యర్థులకు అసెంబ్లీ టిక్కెట్ కేటాయించకపోవడంతో స్థానిక నాయకులు కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిగ ఉన్నట్టు తెలిసింది. ఇప్పటి వరకు నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు స్థానిక ప్రజలకు పరిచయం లేని అభ్యర్థి కోటా నీలిమకి కాంగ్రెస్ పార్టీ నుంచి టిక్కెట్ కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో ఆమె వెంట ప్రచారానికి రావడానికి కూడా కొందరు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన వ్యక్తులు నియోజకవర్గం ప్రజల అభివృద్ధిని పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో ఇప్పుడు కొత్తగా వచ్చిన సూదరపు వ్యక్తులు ఇంకేం చేస్తారనే అనుమానాలు కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నాయి. దీంతో పాటు నాయకుల ప్రచారానికి కూడా స్పందన ఎక్కడా కనిపించడం లేదు.

ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు

మంత్రికి మద్దతు ప్రకటించిన పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు

హ్యాట్రిక్ విజయం అందించండి..

ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య ఉన్నా అండగా ఉండి పరిష్కరిస్తానని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని భోలక్‌పూర్ ప్రాంత బస్తీలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో అడుగడుగునా బస్తీలలో ఆయనకు మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. తిలకం దిద్ది ఆశీర్వదించారు. అరుంధతీయ సంఘం, బాపూజజీ యువజన సంఘం, బాబు జగ్జీవన్‌రామ్ సంక్షేమ సంఘం, అశోకా యువజన సంఘం, హరిజన బస్తీలలో ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి పలకరించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మేకలమండి ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రజలతో మాట్లాడారు. భోలక్‌పూర్ ప్రాంతంతో తనకు ఎంతో అనుబంధం ఉన్నదని తెలిపారు. త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, పోలీస్ స్టేన్‌కు కనెక్ట్ చేసి పోకిరీల బెడద అరికడతామని తెలిపారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.4వందలకే అందిస్తామని, రేషన్ సన్న బియ్యం పంపిణీ, ఆడపిల్ల పెండ్లికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.15 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చని చెప్పారు. అర్హులైన వారికి దళిత బంధు పథకం, ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. నగరంలో మరో లక్ష డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి సొంత ఇల్లు లేని వారందరికీ అందజేస్తామని తెలిపారు. పేదల కోసం గాంధీ దవాఖానలో ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు లభిస్తున్నాయని అన్నారు. మేకలమండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి తలసానికి స్వచ్ఛందంగా మద్దతు ఇస్తామని తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, బీఆర్ఎస్ ఇన్‌చార్జీ జీ పవన్‌కుమార్ గౌడ్, ఏసూరి మహేశ్వరరావు, కే లక్ష్మిపతి, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు, కార్యదర్శులు ఎం. మహేందర్, రాజేందర్, వెంకట్, భోలక్‌పూర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మారుతి, కార్యదర్శి బాబు, సలహాదారుడు టి. శ్రీనివాస్‌యాదవ్, సభ్యులు నాగరాజు, హనుమంత్, సురేశ్, మహేందర్, శివకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, జనార్దన్, శ్రీరాములు, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, నాగలక్ష్మి, శోభారాణి, లక్ష్మి, లావణ్య, అమృత, అంబిక, అనితారెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్త

మంత్రి తలసాని గెలుపు ఖాయం

బేగంపేట్ మాతాజీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు

బేగంపేట్ అక్టోబర్ 27: సనత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అత్యంత మెజార్టీతో గెలుస్తాడని బేగంపేట్ కార్పొరేటర్ టి. మహేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం బేగంపేట్‌లోని మాతాజీనగర్‌లో ఆమె స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రచారంలో ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రజలను చైతన్య వంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సిక్కులకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి తలసాని

దసరా మిలాప్‌లో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి తలసాని

అమీర్‌పేట్, అక్టోబర్ 28 : సిక్కులకు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం ఈ ఎన్నికల తరువాత తిరిగి రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా 3 ఎకరాల స్థలంతో పాటు రూ.3 కోట్ల నిధులను మంజూరయ్యేలా తాను బాధ్యత తీసుకుంటానని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. దశాబ్దాలుగా నగరంలోని సిఖ్ చావ్‌నీలో స్థిర నివాసాలతో వేలాది మంది సిక్కులు జీవితాలను వెళ్లదీస్తున్నా.. ఆ స్థలాలపై ఎటువంటి చట్టపరమైన హక్కులు లేకపోవడంతో నిత్యం అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్న విషయాలను తెలుసుకున్న సీఎం కేసీఆర్ కే ఒక్క నిర్ణయంతో వారి స్థలాలపై వారికే చట్టపరమైన హక్కులు కల్పించారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం సిక్కుల మనోభావాలకు పెద్దపీట వేసిందన్నారు. శుక్రవారం అమీర్‌పేట్‌లోని హోటల్ అతిథిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన దసరా మిలాప్‌కు అశేషంగా తరలివచ్చిన సిక్కుల కుటుంబ సభ్యులతో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారితో కలిసి మంత్రి తలసాని సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో నిలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఓటు వేసి తమ రుణం తీర్చుకుంటామని సిఖ్ కుటుంబాలు ముక్త కంఠంతో ప్రకటించాయి.

బైశాఖితో సమానంగా భగత్‌సింగ్ జయంతి..

సిక్కులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే బైశాఖి వేడుకలతో సమానంగా షహీద్ భగత్‌సింగ్ జయంతిని కూడా జరుపుకోవాలని మంత్రి తలసాని అన్నారు. ఇందుకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. సిక్కుల ఆరాధ్యుడు సహీద్ భగత్‌సింగ్ విగ్రహాన్ని అమీర్‌పేట్ సత్యం థియేటర్ చౌరస్తాలో నెలకొల్పేందుకు తాను కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గురుద్వారాకు వచ్చే వారి వాహనాల పార్కింగ్ కోసం ఇక్కడి నాలాను విస్తరించి, దానిపై శ్లాబ్‌ను నిర్మించడం వల్ల పార్కింగ్ సమస్య తీరిందన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు.. అమీర్‌పేట్‌కు చెందిన బీజేపీ నాయకులు, పెద్దసంఖ్యలో మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి తలసాని కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలంతా ఎంపీగా కిషన్‌రెడ్డిని గెలిపిస్తే... ప్రజల నమ్మకాన్ని కాపాడుకోవడంలో ఆయన విఫలమయ్యారన్నారు. ప్రజల బాగోగులు పట్టని నాయకులను ప్రజలు తిరస్కరించాలన్నారు. రిటైర్డ్ ఇంటెలిజెన్స్ అధికారి రోషన్‌సింగ్ సహా అమీర్‌పేట్ డివిజన్ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు కేవల్‌సింగ్, దౌలత్‌సింగ్, మునాభాయ్‌లతో పాటు సిక్కులు మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, తెలంగాణ మైనార్టీ కమిషన్ మాజీ సభ్యుడు సర్దార్ సురిందర్‌సింగ్, గురుద్వారా ప్రబంధక్ కమిటీ అమీర్‌పేట్ అధ్యక్షుడుసర్దార్ బాగిందర్‌సింగ్, ఉపాధ్యక్షుడు సులక్షణ్‌సింగ్ సిక్కు ప్రముఖులు పాల్గొన్నారు.